

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

సోమవారం

28 ఏప్రిల్ 2025 పేజీలు : 08


మధుసూదన్ కుటుంబానికి

## తోడుగా ఉంటాం



- రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.10 లక్షల చెక్కు అందజేసిన ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ
- ఉగ్రవాదంపై చర్యలకు కేంద్రం సిద్ధం అవుతోంది
- ఎంపీ వేమిరెడ్డి

కావలి, మేజర్‌న్యూస్ :

ఉగ్రవాద దాడిలో మృతి చెందిన కావలి పట్టణానికి చెందిన మధుసూదన్ కుటుంబ సభ్యులను నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆదివారం పరామర్శించారు. తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున వారికి రూ.10 లక్షల చెక్కును కావలి ఆర్డీఓ వంశీకృష్ణ ఆధ్వర్యంలో నేతలు అందజేశారు. కుటుంబ పరిస్థితిని తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో ఉగ్రవాద దాడి జరగడం దురదృష్టకరమన్నారు.

- 2లో



మంత్రి 'ఆనం'ను కలిసిన

## కమిషనర్ వైఓ నందన్

నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :

నెల్లూరు నగరపాలకు సంస్థ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన వైఓ నందన్ ఆదివారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్‌ను అభినందించి.. నెల్లూరు నగర అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి రామనారాయణ రెడ్డి కమిషనర్‌కు సూచించారు.



ప్రతి కార్యకర్తకు అండగా

## ప్రభుత్వం


- సీబీఎన్ అంటే ఒక బ్రాండ్
- సీఎం చంద్రబాబు సారథ్యంలో అభివృద్ధి పథంలో రాష్ట్రం
- నాయకులందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలి
- కావలి అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- ఎంపీ వేమిరెడ్డి

కావలి, మేజర్‌న్యూస్ :

కూటమి నాయకులు, కార్యకర్తలను ఎవరూ విడదీయలేరని, అది ఎవరికీ సాధ్యం కాదని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. కావలి నియోజకవర్గంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు.

వివరాలు 6లో





సేవకు నిలువెత్తు రూపం

## వీపీఆర్

6లో

దివ్యాంగుల ముఖాల్లో చిరునవ్వులు పూయిస్తూ.. కావలి పట్టణంలో పండగ వాతావరణంలో దివ్యాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లు పంపిణీ కార్యక్రమం ఘనంగా సాగింది. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి సహకారంతో వీపీఆర్ ఫౌండేషన్ తరపున ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డితో కలిసి నడవలేని దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందించారు.

- సంపాదించిన దాన్ని ప్రజలకు పంచడం వీపీఆర్‌కే సాధ్యం
- దివ్యాంగులకు భరోసాగా నిలుస్తూ ట్రై సైకిళ్ల అందజేత
- మానవసేవే మాధవసేవ అనేమాటను నిజం చేస్తూ ముందుకు

## మత్స్యకారులకు అండగా ప్రభుత్వం

- మత్స్యకారుల ఖాతాలలో రూ.20 వేలు వేట విరామ భృతి జమ చేశారు
- అభివృద్ధిని విస్మరించకుండా సంక్షేమ పథకాలు కొనసాగించడం చంద్రబాబుకే సాధ్యం
- 'మత్స్యకార సేవ'లో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విడవలూరు, మేజర్‌న్యూస్ :

నాటి స్వర్గీయ నందమూరి తారకరామారావు నుంచి నేటి చంద్రబాబు నాయుడు వరకు మత్స్యకారుల సంక్షేమానికి పాటు పడుతున్నది తెలుగుదేశం పార్టీయేనని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. విడవలూరు మండలం ఊటుకూరు పెద్దపాళెం గ్రామంలో ఆమె 'మత్స్యకార సేవలో' పథకాన్ని ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఊటుకూరుపెద్దపాళెం గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి స్థానిక మత్స్యకారులు ఘన స్వాగతం పలికి స్థానిక




-మిగతా 2లో

# కావలి అభివృద్ధికి వీపీఆర్ సహకారం మరువలేనిది

- కార్యకర్తల సంక్షేమానికి కృషి చేస్తాను
- ఆత్మీయ సమావేశంలో వెల్లడించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి అభివృద్ధికి నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అందిస్తున్న సహకారం మరువలేనిదని ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలోని మినీ స్టేడియంలో టీడీపీ. బీజేపీ, జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, కావలి నియోజకవర్గం జనసేన ఇన్చార్జి అలహరి సుధాకర్, బీజేపీ కావలి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ సివిసి సత్యం, బీజేపీ జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ.. బుడంగుంట మీదుగా జగనన్న కాలనీ వైపు ముసునూరులో పమిడి కాలేజ్ స్కూల్ దగ్గర హైవే ఎక్కేలా కావలి బైపాస్‌కు, కావలి ట్రంక్ రోడ్డు విస్తరణకు ఎంపీ కృషి చేయడం జరిగిందని తెలిపారు. అతిపెద్ద బిపిసిఎల్ పరిశ్రమ రావడానికి కృషి చేసింది కూడా ఎంపీ వేమిరెడ్డి అని తెలిపారు. కావలి ట్రంక్ రోడ్డు విస్తరణలో డ్రైన్ టు డ్రైన్‌కి రూ.17 కోట్ల మంజూరై టెండర్ దశలో ఉన్నాయని తెలిపారు. బైపాస్ కోసం అధికారులు వచ్చి పరిశీలించడం జరిగిందన్నారు. త్వరలోనే బైపాస్ కూడా మంజూరు కాబోతుందని తెలిపారు. అల్లూరు ప్రాంతంలో కూడా బైపాస్ రావాల్సిన అవసరం ఉందని, అల్లూరుకు ఆ రోడ్డు కూడా వేస్తే మన కావలిలో ఇక రోడ్ల పరంగా ప్రజలకు ఏ రకమైన అసౌకర్యంగా జరగకుండా ఉంటుందని తెలిపారు. ఆ రోడ్డు కూడా వచ్చేలా చూడాలని ఎంపీని కోరారు. అల్లూరు నగర పంచాయతీకి సెంట్రల్ లైటింగ్ కూడా ఎంపీ చొరవతో మంజూరు కావడం జరిగిందని తెలిపారు. ఆగిపోయిన దామవరం ఎయిర్‌పోర్టు భూసేకరణ ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. రూ.30 కోట్లు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. బిట్రగుంట రైల్వే అభివృద్ధికి కూడా కృషి చేస్తున్నామని తెలిపారు. మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్‌ని ఇక్కడ పెడితే 10 వేల మందికి ఉద్యోగాలు అవకాశాలు వచ్చే అవకాశం ఉంటుందని, నేను ముఖ్యమంత్రికి నివేదికలు ఇవ్వడం జరిగిందన్నారు. వేమిరెడ్డి, బీద రవిచంద్ర, బీద మస్తాన్ రావుతో కలిసి తప్పకుండా అతి తొందరలో బిట్రగుంటకు కూడా ఒక శుభవార్తని అందించే కార్యక్రమానికి నాంది పలకబోతున్నామన్నారు. ఇద్దరి ధ్యేయం ఒకటే అని, ఈ కావలిని అభివృద్ధి చేయటమేనని, అది నిరంతరం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యేగా 10 నెలల కాలం పూర్తయిందని, కార్యకర్తల జీవితాల్లో వెలుగులు నింపటానికి, వారి సంక్షేమానికి త్వరలో ఒక కార్యాచరణ చేపట్టి, సహకారాలు అందిస్తామని తెలిపారు. కావలి గడ్డ మీద చేసే ప్రతి పని బీజేపీ, జనసేన, తెలుగుదేశం కార్యకర్తలకు ఇచ్చేలా చూస్తానని తెలిపారు. కావలిని కనక పట్టణం చేయడమే తన ధ్యేయమని తెలిపారు. కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిట్రగుంట వాకర్స్
# నూతన కమిటీ ఎన్నిక

**బోగోలు, మేజర్‌న్యూస్ :** బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఆదివారం నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షుడు బర్నాల్డ్, గౌరవ అధ్యక్షుడిగా అశోక్, స్వర్ణ రాజ్, నూకసాని శ్రీనివాసులు, బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ ఫౌండర్ కుందుర్తి శ్రీనివాసులు బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ క్రీడా మైదానంలో ఆదివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పోలీస్ శాఖ లో పనిచేస్తున్న ప్రభాకర్ ప్రత్యేక ట్రీట్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారాన్ని దేటును కలుపుతామని, బిట్రగుంట రైల్వే బుకింగ్ కౌంటర్ ను సోమవారం పునర్ ప్రారంభం చేస్తుపనిచేస్తున్నదు కు సహకరించిన ఎం.పీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్ రావు, కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి, రైల్వే ఉన్నత అధికారులకు సహకరించిన బిట్రగుంట ప్రజలకు వ్యాపారస్తులకు రైల్వే విశ్రాంతి ఉద్యోగస్తులకు స్వచ్ఛంద సేవా సంస్థలకు అభివృద్ధి కమిటీ సభ్యులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. క్రీడా మైదానం నందు పిల్లలకు ఉచితంగా కరాటే క్లాసులను కరాటే మాస్టర్ రవి గన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మన్యం శ్రీనివాసులు, సత్యనారాయణ, శేఖర్ బాబు, జీవన్ కుమార్, శ్యాంసుందర్, బత్తుల రవిచంద్ర, కరాటే బ్లాక్ బెల్ట్ రవి గన్, జర్నలిస్టులు ప్రభాకర్ రెడ్డి, తోటపల్లి ఎజ్రా, సుబ్బరాయుడు, మహిళలు ,పిల్లలు ,రైల్వే విశ్రాంతి ఉద్యోగులు,ఆర్మీ విశ్రాంతి ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



# మత్స్యకారులకు అండగా ప్రభుత్వం

*(మొదటి పేజీ తరువాయి)*

వెంకయ్యస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. మహిళలు అడుగడుగునా మంగళ హారతులతో ఆత్మీయ స్వాగతం పలికారు. దారి పొడుగూతా పూలవర్షం కురిపించి అభిమానాన్ని చాటుకుంటూ విజయోత్సవ ర్యాలీని తలపించారు. భారీ గజమాల, విన్నూత్నంగా చేపల మాలతో మత్స్యకార నాయకులు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ రూ.20 వేల వేట నిషేధకాల భృతిని గంగపుత్రుల ఖాతాలలో జమ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కోవూరు నియోజకవర్గ మత్స్యకారుల తరుపున ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఆర్ధిక పరిస్థితి అనుకూలించకపోయినా ఓ వైపు అభివృద్ధి, మరో వైపు సంక్షేమ పథకాలు అమలు చేయగల సామర్ధ్యం చంద్రబాబు నాయుడుకే ఉందని గుర్తుచేశారు. మత్స్యకారుల జీవితాలలో వెలుగులు నింపాలన్నదే చంద్రబాబు ఆశయమన్నారు. మత్స్యశాఖ అధికారులు చొరవ తీసుకొని మత్స్యకారుల సంక్షేమం కోసం ఉద్దేశించిన ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని కోరారు. స్థానిక సర్పంచ్ చేసిన వినతిపై స్పందిస్తూ మత్స్య సంపదను సకాలంలో మార్కెట్‌కు తరలించుకునేందుకు వీలుగా సముద్రం వరకు సిమెంట్ రోడ్డు వేస్తానని హామీ ఇచ్చారు. గతంలో కోవూరు నియోజకవర్గంలో 3,028 మందికి 3 కోట్ల 2 లక్షల 80 వేల రూపాయలు ఇస్తే.. కూటమి ప్రభుత్వం వచ్చాక 3,102 మంది గంగపుత్రులకు 6 కోట్ల 20 లక్షల 40 వేల రూపాయలు వేట విరామ భృతిగా ఇవ్వడం తమ ప్రభుత్వ ఘనతగా కొనియాడారు. అనంతరం అధికారుల సమక్షంలో మత్స్యకార నాయకులకు 6 కోట్ల 20 లక్షల 40 వేలు విలువ చేసే చెక్కు అందించారు.

**ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలి**

స్థానిక నాయకులు అధికారులు పరస్పర సమన్వయంతో గ్రామాభివృద్ధికి పాటు పడాలని హితోపదేశం చేశారు. వితంతు పెన్షన్ నమోదులో సచివాలయ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ప్రతి నెల 1న క్రమం ఇచ్చే ఎన్టీఆర్ భరోసా పెన్షన్, అక్కచెల్లెమ్మలకు ఏడాదికి ఉచితంగా మూడు సిలెండర్లు తదితర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించాలని నాయకులు, అధికారులను కోరారు. రానున్న విద్యాసంవత్సరం నాటికి పాఠశాలలో మౌలిక సదుపాయాలతో తల్లిదీవెన పథకం అందించేందుకు మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. గత ఐదేళ్లలో అభివృద్ధి జాడే లేని రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో గుంతల రహిత రోడ్లు, గ్రామాలలో జరుగుతున్న నూతన సిమెంట్ రోడ్ల నిర్మాణాల గురించి ఆమె ప్రజలకు వివరించారు. కోవూరు నియోజక వర్గంలో 22 వేల వరకు నిరక్షరాస్యులు ఉన్నారని, సంపూర్ణ అక్షరాస్యత సాధన కార్యక్రమంలో స్థానిక నాయకులు భాగస్వాములు కావాలని కోరారు. 2,500 ద్వారా ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన వయోజన విద్యా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక మత్స్యకార నాయకు లతో పాటు ఫిషరీస్ జేడీ నాగేశ్వరరావు, బుచ్చి ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్మన్లు మోర్ల సుప్రజ, నస్రీన్ ఖాన్, ఊటుకూరు పెద్దపాళెం గ్రామ సర్పంచ్ మేకల శేషమ్మ, ఎంపీటీసీ బుజ్జమ్మ, జెడ్పీటీసీ తుమ్మల లక్ష్మయ్య, నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు చెముకుల శ్రీనివాసులు, పెన్నాడెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, ఇందుకూరుపేట మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్రనాయుడు, కోడూరు కమలాకర్‌రెడ్డి, మండల నాయకులు పాశం శ్రీహరిరెడ్డి, అడపాల శ్రీధర్‌రెడ్డి, కోవూరు టీడీపీ నాయకులు తిరుమూరు సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మధుసూదన్ కుటుంబానికి తోడుగా ఉంటాం



*(మొదటి పేజీ తరువాయి)*

దాడిలో కావలికి చెందిన మధుసూదన్ మృతి చెందడం బాధా కరమని విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబ స్థితిగతులను పరిశీలించామని, తప్పకుండా ప్రభుత్వం తరఫున తగిన న్యాయం చేస్తామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అందించిన 10 లక్షల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు.. కేంద్ర ప్రభుత్వం తరఫున వారికి అందాల్సిన సదుపాయాలను అందజేసే ప్రయత్నం చేస్తామని స్పష్టం చేశారు. అవసరమైతే కుటుంబంలో ఒకరికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం వచ్చేలా ప్రయత్నిస్తామన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ తీసుకునే నిర్ణయాలకు మేమంతా కట్టుబడి ఉంటామని, పాకిస్తాన్‌పై ప్రతీకారం తీసుకునేందుకు కేంద్రం చూస్తోందన్నారు. ఇప్పటికే సింధూ జలాలను నిలిపివేసిందని పేర్కొన్నారు. బాధిత కుటుంబంలో పిల్లల భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి పెట్టి వారికి కావాల్సిన సదుపాయాలు ఏర్పాటు చేస్తామని వివరించారు. ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర మాట్లాడుతూ.. ఉగ్రవాద దాడులు జరగడం దురదృష్టకరమని, మధుసూదన్‌రావు మృతి చెందడం కుటుంబానికి తీరనిలోటన్నారు. మధు సూదన్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున 10 లక్షలు చెక్కును అందజేశామని చెప్పారు. పాకిస్తాన్ చర్యలను ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ఎదుర్కొందామని, ఉగ్రవాదాన్ని అణిచివేసేందుకు భారతదేశం ఏకం అవ్వాల్సిన అవసరం ఉందన్నారు. మృతుల కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామన్నారు. కని పెంచిన తల్లిదండ్రులకు వృద్ధాప్యంలో చేదోడుగా ఉండాలని విదేశాల్లో ఉన్నత కొలువులను సైతం వదులుకొని వచ్చిన మధుసూదన్ ముష్కరుల బారిన పడి ప్రాణాలు కోల్పోవడం మనస్సు ను కలిచివేస్తోందన్నారు. మధుసూదన్‌రావు కుటుంబ సభ్యుల ఆలోచనలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్తామని, వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# నీరుగారిన నిత్యావసరాల సరఫరా




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం సరఫరాచేస్తున్న నిత్యావసరాల సరుకుల పంపిణీ భ్రుత్వానికి భారంగా, ప్రజలకు పంపిణీ లక్ష్యవిరుద్ధంగా సాగుతోంది. గత ప్రభుత్వ నిర్వాకంతో ప్రభుత్వానికి అదనపు భారంగా ఉండగా ప్రజలకు మాత్రం వారు చెప్పిన తరహాల్లో ఇంటింటా పంపిణీ చేసే పరిస్థితి లేకుండా కూడళ్ళకే, కొద్దిపాటి సమయాలకే పరిమితమైంది. గతంలో రేషన్‌షాపుల డీలర్లు వినియోగదారులకు సరుకులను పంపిణీ చేస్తుండేవారు. వారికి ప్రభుత్వం ఒక కేజీ బియ్యానికి ఒకరూపాయి కమీషన్‌గా ఇస్తుండేవారు. ఆ షాపులను అన్నిసరుకులు లభించే సూపర్‌బజార్లుగా మారుస్తామని గత తెలుగుదేశం ప్రభుత్వం చెబుతుండేది. కానీ బియ్యం, చక్కెర, గోధుమలకే పరిమితమై ఉంటూ కందిపప్పు కూడా ఇవ్వసాగారు. అప్పట్లో డీలర్లసంఘం ఆధ్వర్యంలో తామంతా డీలర్‌షిప్‌నే నమ్ముకొని జీవనం సాగిస్తున్నామని, తమకు నెలసరి గౌరవవేతనం ఇవ్వాలని, లేదా కమీషన్‌ను పెంచి గిట్టుబాటుగా ఉండేలా చూడాలని కోరుతూ పలుదపాలు ఆందోళనలకు కూడా దిగారు. కానీ అప్పట్లో ఆ కోర్కెలు నెరవేరలేదు. కాగా 3 వైసిపి ప్రభుత్వం వచ్చాక రేషన్ సనుకులను వాలెంటీర్లద్వారా ఇంటింటికి సరఫరాచేసి ప్రజలకు సౌకర్యవంతంగా నిర్వహిస్తామని ప్రకటించారు. ఈమేరకు వాహనాలను సిద్ధం చేసి పలువురికి అప్పగించి వారికి 21వేల నెలసరి వేతనంగా చెల్లించేలా అందులో 3వేలరూపాయలు వాహనానికి చెల్లించేలా నిర్ణయించారు. అయితే డీలర్లు తమను తొలగిస్తారేమో, తాము ఉపాధి కోల్పోతామని ఆందోళనకు దిగారు. దాంతో వారిని కూడా కొనసాగించారు. డీలర్లు వాహనాలవారికి సరుకులు సరఫరాచేస్తే వారు వినియోగదారులకు వాహనాలద్వారా తీసుకెళ్ళి పంపిణీ చేస్తుంటారు. ఈ పరిణామక్రమంలో అటు డీలర్లు కొనసాగుతూ కమీషన్ తీసుకుంటుండగా వాహనాలవారికి 21వేల వంతున చెల్లిస్తుండడంతో లక్ష్యం నెరవేరకున్నా ప్రభుత్వానికి అదనపు భారమైంది. గత నాలుగేళ్ళుగా ఆ వాహనాలవారు ఆయాప్రాంతాల్లో ఒక కూడలివద్ద నిలపడం, అక్కడికి వినియోగదారులు వచ్చి సరుకులు తీసుకోవడం జరుగుతోంది. ఆవాహనాలవారు నిర్ణీత రోజులు, సమయాలు అనేది సక్రమంగా పాటించనందున పలువురు తీవ్ర అసౌకర్యానికి గురకావడం, అనేకమందికి సరుకులు అందకపోవడం జరుగుతుండేది. తరచూ జనాలనుండి ఆందోళనలు కన్పిస్తుండేవి. అదీగాక కొంతకాలంగా కేవలం ఈషాపులద్వారా బియ్యం మాత్రమే సరఫరాజరుగుతుండేది. డీలర్లు తమకు కెజికి ఒకరూపాయి ఇవ్వడం వలన తమ సంసారాల పోషణ కష్టతరంగా ఉందంటుండేవారు. జనాలేమో తమకు అన్ని సరుకులు ఇవ్వడం లేదని, ఇళ్ళవద్దకు చేర్చడం లేదని, క్రమంతప్పకుండా సరఫరా జరుగడంలేదని వాపోతుండేవారు. వాహనాల ఆపరేటర్లే కొన్నిచోట్ల వినియోగదారుల బియ్యాన్ని తక్కువధరకు కొనుగోలు చేసి అధికధరలకు విక్రయించుకుంటేండేవారిని కూడా అక్కడక్కడా విన్పిస్తుండేది. ఈవ్యవస్థ ఇలా కొనసాగుతుండగా ఖాళీ అయిన డీలర్లస్థానే నోటిఫికేషన్ ఇచ్చి నియామకాలు చేయకపోవడం, వాహనాలు నిలిచిపోయిన చోట వెంటనే ప్రత్యామ్నాయంగా వాహనాలను ఏర్పాటు చేయకపోవడంతో నిత్యావసరసరుకుల వ్యవస్థ నీరుగారిందని సర్వత్రా వ్యాఖ్యానిస్తున్నారు. ఆత్మకూరు ప్రాంతంలో పరిశీలిస్తే ఆత్మకూరు మండలంలో 37రేషన్‌షాపులు ఉండగా 18612 రేషన్‌కార్డులుండగా 13వాహనాలకుగాను 3 నిలిచిపోయాయి. ఏఎస్‌పేట మండలంలో 26షాపులకుగాను 10591కార్డులుండగా 7వాహనాలకుగాను ఒక్కటి నిలిచిపోయింది. అనంతసాగరం మండలంలో 37షాపులకు గాను 13627కార్డులుండగా 8వాహనాలకుగాను నాలుగు నిలిచిపోయాయి. ఆత్మకూరు మండలానికి 235మెట్రిక్‌టన్నులు, అనంతసాగరం మండలానికి 169మెట్రిక్‌టన్నులు,. ఏఎస్‌పేట మండలానికి 130మెట్రిక్‌టన్నుల బియ్యం ఆత్మకూరు గోడౌన్లనుండి ప్రతినెలా సరఫరా చేస్తుంటారు. ఈ 3మండలాల్లో దాదాపు 20డీలర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెబుతున్నారు. ఈపరిస్థితిని నేటి ప్రభుత్వం పరిశీలించి వాహనాలను పూర్తిగా ఏర్పాటు చేయడమా, వాటిని తొలగించి డీలర్లనే సరుకులు పంపిణీకి వినియోగించేలా వారికి గౌరవవేతనం లేదా కమీషన్ పెంచడం ద్వారా గతంలోలాగా పంపిణీ సక్రమంగా జరిగేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అవసరమైన ఇతర సరుకులను కూడా రేషన్‌షాపులద్వారా సబ్జిడితో అందించేలా చర్యలు తీసుకోవాలని సర్వత్రా కోరుతున్నారు.

# పేదలకు వైద్యం అందించడం అత్యంత సంతృప్తికరం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పేదలకు ఉచితంగా వైద్యసేవలందించడం అత్యంత సంతృప్తికరమని నెల్లూరు డెల్టాహాస్పిటల్ ఎండి, ప్రముఖ పల్మనాలజిస్ట్, పలు సామాజిక సేవాకార్యక్రమాల నిర్వాహకులు డాక్టర్ పోకల రవి పేర్కొన్నారు. ఆయన తమ వైద్యశాలద్వారా వైద్యసేవలందిస్తుండడంతోపాటు విద్య, వైద్యం తదితర అంశాల్లో అనేక సామాజికసేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. తరచూ ఉచితవైద్యశిబిరాలను కూడా నిర్వహిస్తుంటారు. ఆదివారం నెల్లూరు నగరంలోని 45వడివిజన్ పరిధిలోని జేమ్స్‌గార్డెన్‌లో డాక్టర్ రవి స్వంత నిధులతో ఉచితమెగా వైద్యశిబిరాన్ని నిర్వహించి దాదాపు 200మందికి ప్రముఖ వైద్య నిపుణులద్వారా వైద్యపరిక్షలు నిర్వహించి ఉచితంగా మందులు కూడా పంపిణీ చేశారని ఏపికాట్వా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావు పేర్కొన్నారు. ఊపిరితిత్తుల వ్యాధి నిపుణులు, జనరల్‌ఫిజిషియన్, ఎముకల, కీళ్ళ వ్యాధినిపుణులు, గుండెవ్యాధినిపుణులు, గర్భకోశ వ్యాధి నిపుణులు ఈశిబిరంలో రోగులకు వైద్యపరిక్షలు నిర్వహించారు. బిపి, ఈసిజి, షుగర్‌టెస్ట్ పిఎఫ్‌టి టెస్ట్ తదితర పరిక్షలను కూడా ఉచితంగా చేశారు. ఈసందర్భంగా డాక్టర్ పోకల రవి మాట్లాడుతూ.. పేదలకు నాణ్యమైన వైద్యసేవలు అందుబాటులోకి తేవాలన్న లక్ష్యంగా తనవంతుగా సామాజిక స్ఫూర్తితో, మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ స్ఫూర్తితో ఉచితవైద్య శిబిరాన్ని నిర్వహించానన్నారు. వివిద రకాలైన ఇతర సేవాకార్యక్రమాలను కూడా నిర్వహిస్తుంటానని, తమ సేవలను ప్రజలు వినియోగించుకోవడం తనకు అత్యంత సంతృప్తినిస్తుందని ఆయన వెల్లడించారు. భవిష్యత్తులో కూడా తనవంతుగా సామాజికసేవలను కొనసాగిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు గునుకుల కిషోర్, కాపుసంక్షేమ నాయకులు డాక్టర్ సుధామాధవ్, బీస్ అధ్యక్షుడు పోతరాజు అనిల్, అంచలనాగేశ్వరరావు, మునిశేఖర్, ఏపికాట్వా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావు, పాపూరు మధుసూధన్, స్థానిక ప్రతినిధులు గురుకుమార్, శ్రావణ్, శ్రీను, విజయ్, చైతన్య, చిరంజీవి, కృష్ణారావు, బాలేంద్ర, రాజా, పలువురు వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్‌లో టాపర్‌గా నిలిచిన హాస్టల్ విద్యార్థి ధనుష్





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు డివిజన్‌లోని ప్రభుత్వ వసతిగృహాల్లో టెన్త్ విద్యార్థుల్లోకెల్లా ఆత్మకూరుకు చెందిన ఒంటేరు సాయిధనుష్ అధికమార్కులు సాధించి టాపర్‌గా నిలిచాడు. ఆత్మకూరులోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో ధనుష్ చదువుతూ స్థానిక ఎస్‌సి బాలురవసతిగృహంలో ఉండేవాడు. టెన్త్ పరిక్షల్లో ప్రతిభ చూపిన ధనుష్ 600కుగాను 565మార్కులు సాధించి టాపర్‌గా నిలిచాడు. దాంతో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ చేతులమీదుగా ప్రోత్సాహక పురస్కారం పొందాడు. జిల్లా సాంఘికసంక్షేమ శాఖడిప్యూటిడైరెక్టర్ కె.శోభారాణిచేతులమీదుగా 5వేల రూపాయల నగదుపారితోషికాన్ని అందుకున్నాడు. హాస్టల్ టెన్త్ విద్యార్థుల్లో డివిజన్‌లోనే ధనుష్ ప్రథమస్థానంలో నిలువగా ఆ విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయులు, వసతిగృహసంక్షేమాధికారులు, వివిద ప్రజాసంఘాల ప్రతినిధులు అభినందించారు. జనవిజ్ఞానవేదిక మండల అధ్యక్షుడు ఒంటేరు మల్లికార్జున కుమారుడైన ధనుష్ భవిష్యత్తులో కూడా ప్రతిభ చూపి మంచిమార్కులతో ఉన్నత విద్యసాగించాలని, ఉజ్వల భవిష్యత్తు పొందాలని వారంతా ఆకాంక్షించారు.


## స్వంతనిధులతో బోరు ఏర్పాటు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని వెంకట్రావుపల్లి శ్మశానవాటికలో నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్ తన స్వంత నిధులతో ఒక బోరును ఏర్పాటుకు ఆదివారం భూమిపూజ చేశారు. అక్కడి ప్రజలు తమ శ్మశానవాటికలో బోరు లేనందున అత్యంత ఇబ్బందికరంగా, అసౌకర్యంగా ఉందని శ్రీధర్ ధృష్టికి తీసుకొచ్చారు. దాంతో స్పందించిన శ్రీధర్ తన స్వంత నిధులతో ఒక బోరును వేయిస్తానని హామీ ఇచ్చారు. ఆమేరకు ఆదివారం రిగ్గును రప్పించిబోరు వేసేందుకు శ్రీధర్ కొబ్బరికాయకొట్టి భూమిపూజ చేశారు. తమ శ్మశానవాటికలో శ్రీధర్ స్వంత నిధులతో బోరు వేయిస్తూ తమ సమస్యకు పరిష్కారం చూపారని గ్రామస్థులు సంతోషం వ్యక్తిం చేస్తూ శ్రీధర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలకు కండలేరు జలాశయం నుండి నీరందించాలి

- అన్యాక్రాంతమై అటవీ భూములను పరిరక్షించాలి
- బీజేపీ నేత మిడతల రమేష్ రాష్ట్ర మంత్రులకు విజ్ఞప్తి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** రాపూర్ మండలంలో అన్యాక్రాంతమై అటవీ భూములను పరిరక్షించాలని బిజెపి నేత మిడతల రమేష్ రాష్ట్ర మంత్రులకు విజ్ఞప్తి చేశారు. సోమశిల కండలేరు రెండు జలాశయాల మధ్య రాపూర్ మండలం ఎతైన ప్రాంతంగా ఉంది. కండలేరు జలాశయం నిర్మాణంలో 12 గ్రామాలు కండలేరు జలాలలో కలిసిపోయాయి. రెండు మేజర్ డ్యాములు పక్కనే ఉన్న రాపూర్ మండలంలోని తొమ్మిది గ్రామాలకు నీటి సౌకర్యం లేదు. కండలేరు జలాశయం నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా వెలిగోను చెరువుకు నీరు తరలించాలని రాష్ట్ర జలమనల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు ఎక్స్ ద్వారా రమేష్ విజ్ఞప్తి చేశారు. అక్కడనుండి గ్రావిటీ ద్వారా అనేక చెరువులకు నీరు అందించే అవకాశం ఉందని విజ్ఞప్తి చేశారు. రాపూర్ మండలంలో అటవీ భూములు ఆక్రమణ పై దృష్టి సారించాలి. అడవిలో వృక్షాలను నరికేసి ఆక్రమించుకోవడం పర్యావరణాన్ని ధ్వంసం చేయడమే. పర్యావరణ హితం కోసం అటవీ సంపదను కాపాడాలని అటవీ శాఖ మంత్రి డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు బీజేపీ నేత రమేష్ విజ్ఞప్తి చేశారు. అటవీ అధికారులు రెవెన్యూ అధికారులు సర్వేయర్లు అన్యాక్రాంతమవుతున్న అటవీ భూములను నోటిఫై చేసి 7ఏ నోటీసులను ఆక్రమణదారులకు అందించారు. ఆ భూములు పట్ల దృష్టి సారించాలని పవన్ కళ్యాణ్‌కు రమేష్ విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా ముగిసిన గంగమ్మ జాతర ఉత్సవాలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గండిపాలెం గ్రామంలో శుక్రవారం నుండి ప్రారంభమైన గంగమ్మ జాతర మహోత్సవాలు ఆదివారం పోటెత్తిన భక్త జనసందోహం మధ్య ఘనంగా ముగిశాయి. ఈసందర్భంగా గ్రామస్తులు వేకువజామునే పొంగలి సామాగ్రిని కొత్తబుట్టలో పెట్టుకుని మేళతాళాలు, డప్పు వాయిద్యాలు, బాణసంచా పిలుల్ల మధ్య గ్రామోత్సవంగా బయలుదేరి ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారిని నామస్మరణ చేసుకుంటూ ఆలయ ప్రదక్షిణలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో పొంగళ్లు పొంగించారు. అమ్మవారికి గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి పొంగలి నైవేద్యాలు సమర్పించి, అమ్మవారిని భక్తి పారవశ్యంతో దర్శించుకునీ తన్మయత్వం చెందుతూ మొక్కులు తీర్చుకుని తీర్థ ప్రసాదాలు స్వీక రించారు. వైస్ ఎంపీపీ గుంటుపల్లి, మాలకొండయ్య చౌదరి అమ్మవారిని దర్శించు కుని అమ్మ వారికి పుష్ప మాలలు సమర్పించారు. మద్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామం తోపాటు, పరిసర గ్రామాల ప్రజలు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ చైర్మన్ పాముల రమణయ్య సదుపాయాలను కల్పించారు. ఆలయ కమిటి ఈసందర్భంగా ఆలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఏడాది ఈ ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాముల.రమణ్య, బొందికాళ్ల, వెంకటరమణ, పాముల శ్రీను, రాజా, యాదవ యూత్ సంఘం నాయకులు, గ్రామస్తులు తది తరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ మొదటి వార్షికోత్సవం




**జలదంకి, మేజర్‌న్యూస్ :** శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ మొదటి వార్షికోత్సవం పల్లిపాడులోని గాంధీ ఆశ్రమంలో ఆదివారం విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, శ్రేయోభిలాషుల మధ్య ఆనందంగా ఆహ్లాదంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జలదంకి మండల విద్యాధికారి నాగేశ్వరరావు హాజరయ్యారు. జలదంకి లోని శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో 2024 25 సంవత్సరానికి గాను మొదటి తరగతి నుంచి 7వ తరగతి వరకు విద్యాబోధన జరిగిందని, 8వ తరగతి నుంచి పదవ తరగతి వరకు ప్రభుత్వ అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నామని త్వరలోనే ఆ క్లాసులు కూడా ప్రారంభిస్తామని విద్యా సంస్థల అధినేత అయ్యలరెడ్డి తెలిపారు. మంచి వాతావరణం, పెద్ద సొంత భవనం, క్రమశిక్షణతో చక్కని విద్యా బోధన చేసే ఉపాధ్యాయులు సాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రత్యేకత అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మాట్లాడుతూ.. 35 సంవత్సరాల అనుభవం ఉన్న అయ్యల రెడ్డి ఎందరో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్ది అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఇలాంటి వార్షికోత్సవాలు ఎన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# అడవి పందిని చంపిన వ్యక్తుల ఆరెస్టు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి రేంజ్ పరిధిలోని నందిపాడు గ్రామ సమీపంలో అడవిపందిని చంపి ముగ్గురు వ్యక్తులు ఆటోలో తరలిస్తుండగా ఆటవీ అధికారులు అదుపులోకి తీసుకున్న సంఘటన శనివారం రాత్రి చోటుచేసుకొంది. వివరాల మేరకు.. నందిపాడు గ్రామ సమీపంలో పొలాల వద్ద కాపలా ఉంటున్న యాకోన్, దేవదాసు, వెంకటేష్లు ఉదయగిరి మండలం వడ్లమూడిపల్లి గ్రామ సమీపంలో ఉన్న పొలాల్లో విద్యుత్ కంచె ఏర్పాటు చేసి అడవిపందిని చంపారు. అనంతరం దానిని ఆటోలో వేసుకుని నందిపాడుకు తీసుకొస్తున్నారు. ఈ తరుణంలో 565 జాతీయ రహదారిపై అటవీ అధికారులు డీఆర్వో మురళి, ఎఫ్బీవోలు ప్రసాద్, ఓంప్రకాష్ భానుతేజలు వాహనాల తనిఖీల్లో భాగంగా ఆటోను పరిశీలించగా అందులో అడవిపంది ఉండడంతో వారిని అదుపులోకి తీసుకొని ఉదయగిరి అటవీ శాఖ కార్యాలయానికి తరలించారు. ఆదివారం అడవిపందికి పశు వైద్యసిబ్బంది పోస్టుమార్గం నిర్వహించి దుర్గం ఆటవీ ప్రాంతంలో దహనం చేశారు. అదుపులోకి తీసుకున్న ముగ్గురు వ్యక్తులు, ఆటోను సోమవారం కోర్టులో హాజరుపర్చనున్నట్లు అదికారులు తెలిపారు.

# వేసవిలో విద్యార్థులు ఈతకెళ్తున్నారా జరభద్రం

- జాగ్రత్తలు పాటించకపోతే ప్రాణాపాయం..
- సరదా మాటున పొంచి ఉన్న ప్రమాదం..
- ఈత సరదా కుటుంబాల్లో విషాదంగా మారకూడదు..
- చెరువులు, వాగులు, గుంటలను పరిశీలించిన..
- జలదంకి ఎస్ఐ సయ్యద్ లతీ ఫున్నిసా..



**జలదంకి, మేజర్‌న్యూస్ :** వేసవి కాలంలో పాఠశా లలు, కళాశాలలకు సెలవులు రావడంతో ఎంతోమంది పిల్లలు యువకులు సరదా కోసం ఈత నేర్చుకోవడానికి చెరువులు, బావులు, వాగులు, కాలువలకు వెళుతుంటారని, ఈత సరదా కుటుంబాల్లో విషా దంగా మారకూడదని జలదంకి ఎస్సై సయ్యద్ లతీ ఫున్నిసా తెలిపారు. ఆదివారం ఎస్సై లతీ ఫున్నిసా మండలంలోని పలు చెరువులు, గుంటలను పరిశీలించి ప్రమాద సూచిక బోర్డును ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఎస్సై సయ్యద్ లతీ ఫున్నిసా మాట్లాడుతూ.. వేసవి సెలవుల్లో పిల్లలు ఈతకు వెళ్లే క్రమంలో ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణ నష్టం జరగకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈత రానివారు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని, ఈతను నేర్చుకునేవారు తల్లిదండ్రుల సమక్షంలో నేర్చుకోవడం ఉత్తమమని తెలిపారు.

# వవ్వేరుకు ఆర్టీసీ బస్సు సమయాలు మార్పు చేయాలి : శ్రీకాంత్ రెడ్డి డీఎంకి వినతి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని వవ్వేరు గ్రామానికి ఆర్టీసీ బస్సు సయాలు మార్పుదల చేయాలని ఆర్టీసి డీఎం మురళికి వవ్వేరు గ్రామ తెలుగు దేశం పార్టీ నాయకులు కొటంరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి ఆదివారం వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పాఠశాల విద్యార్థులకు, కార్యాలయ ఉద్యోగులు సమయపాలనకు తగ్గటు బస్సు ప్రయాణ సమాయాలు ఉండేలా చూడాలని కోరడమైందని తెలిపారు. సానుకూలంగా స్పందించి బస్సు సమయాలు మార్పుకు సుముఖత వ్యక్తం చేసిని ఆర్టీసీ డీఎం మురళికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# డీబీఎస్ కళాశాల చైర్మన్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణ డీబీఎస్ కళాశాల చైర్మన్, డీబీఎస్ సంస్థల అధినేత దామిశెట్టి శ్రీనివాస్ నాయుడు అనారోగ్య కారణాల వల్ల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆది వారం వారి గృహానికి వెళ్లి వారి చిత్రపటానికి నివాళులర్పించారు. అనం తరం కుటుంబ సభ్యులకి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనారోగ్య గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వీరి పాటు కావలి పట్టణ టీడీపీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, గుంటుపల్లి రాజ్ కుమార్, పొట్లూరి శ్రీనివాసులు స్థానిక అవార్డు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# ముస్లిం చిన్నారులకు ఒడుగులు కార్యక్రమం




**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలోని ఉలమా కమిటీ ఆధ్వర్యంలో షాదీ మంజల్‌లో ముస్లిం సోదరులు చిన్నారులకు ఉచితంగా (ఖత్న) ఒడుగులు చేయించారు. ఒడుగులు చేయించుకున్న వారికి ఉచితంగా మందులను అందజేశారు. సామాజిక సేవలోభాగంగా తాము ఈ కార్యక్రమం నిర్వహించామని మౌలానాఅబ్దుల్ హమీద్ తెలిపారు. వైద్యులు మహమ్మద్ యూసుఫ్, అబ్దుల్ సమద్ నజీరి, చిన్నారులకు ఒడుగులు చేయడం జరిగిందన్నారు. పేదవారికి తమ వంతు సాయం చేసేందుకు ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్నామని చెప్పారు. రాబోయే రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు చేసే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమానికి తమకు సహకరించిన కమిటీ సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# ఉదయగిరిలో ఉచిత చిత్రకళా తరగతులు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక ఆర్టీసీ కండక్టర్, కళాకారుడు, చిత్రకకారుడు వై.సుదర్శన్ ఆధ్వర్యంలో మే 2వ తేది నుండి ఉచిత చిత్రకళా తరగతులు జరుగుతాయని నిర్వాహకులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తరగతుల నిర్వాహణపై ఈనెల 30వ తేదిన స్థానిక ప్రభుత్వ ఉన్నతపా రశాల్లో విద్యార్థుల, తల్లి దండ్రల సమావేశం జరుగుతుందన్నారు. సమావేశానికి వచ్చిన విద్యార్థులను కేటగిరిలుగా విభజించి వాకరికి కేటాయించిన సమయాలకు అనుకూలంగా మేనెల 2నుండి తరగతులు నిర్వమస్తామన్నారు. ఆసక్తి ఉన్న వారి అర్హతలు, వయస్సును బట్టి శిక్షణ ఇవ్వబడుతుందన్నారు.

# పందుల స్వైర విహారం

- ప్రబలుతున్న వ్యాధులు
- స్పందించాలని స్థానికులు వేడుకోలు



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చి టౌన్ మంగలి కట్ట జగనన్న కాలనీల్లో పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. దీనివల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పందులవల్ల అపరిశుభ్రత, రోగాలు ప్రబలే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**పందుల స్వైర విహారం :** జగనన్న కాలనీల్లో పందులు వీధుల్లో గుంపులు గుంపులుగా తిరుగుతూ, అక్కడక్కడ అపరిశుభ్రత కల్పిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. అంతేకాక కొందరు పందుల పెంపకం దారులకు పునరావాసాలులేకపోవడంతో జగనన్న కాలనీల్లో తాత్కాలిక వసతులు కల్పించడంతో అక్కడే పందులు రాత్రుళ్ళు కట్టేసి పగలు కాలనీల్లో యదేచ్ఛగా వదెలెస్తున్నారు అని స్థానికులు ఆపోతున్నారు.

**ప్రజల ఇబ్బందులు :** పందులు ప్రజలకు ఆందోళన కలిగిస్తున్నాయి. పిల్లలు ఆటలాడటానికి కూడా వీధుల్లోకి వెళ్లలేకపోతున్నారని, అపర శుద్యంతో కాలనీ వాసులు అంటు రోగాలు ప్రబలే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అపరిశుభ్రత :** పందులు మురుగు కాల్వల్లో సంచరించి, వీధుల్లోకి వచ్చి అపరిశుభ్రత కల్పిస్తున్నాయని అంతేకాక డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో కాలనీల్లో మరుగు నీరు రోడ్ల మీదకు చేరి పందులకు ఆవాసాలు గామారాయని స్థానికులు చెబుతున్నారు.

**పారిశుధ్యం లేకపోవడం :** కాలనీలో పారిశుధ్య పనులు సరిగ్గా లేకపోవడం వల్ల పందులు స్వైరవిహారం చేస్తున్నాయని, అధికారులు స్పందించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా బుచ్చి నగర పంచాయతీ కమిషనర్ త్వరి తగతినచర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. స్థానికులు పందులను కాలనీల నుండి దూరంగా తరలించేందుకు సంబంధిత పందులపెంపకం దారులతో మాట్లాడి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఉత్సాహంగా ముగిసిన హెల్త్ ఫర్ రన్ కార్యక్రమం



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలో ధనుష్ మొబైల్ అండ్ ఎలక్ట్రానిక్స్ అధినేత పచ్చా కళ్యాణ్ ఆధ్వర్యంలో ఆదివారం హెల్త్ ఫర్ రన్ కార్యక్రమం జరిగింది. తహ శీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో శ్రీహరి, సీఐ శ్రీనివాసులు రెడ్డి, నగర పంచాయతీ కమిషనర్ బాలకృష్ణ, ఎస్ఐ సంతోష్‌రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. హెల్త్ ఫర్ రన్ కార్యక్రమానికి జెండా ఊపి ప్రారంభించారు. డిఎల్ఎన్ఆర్ హై స్కూల్ వద్దనుండి వైయస్సార్ విగ్రహం అంబేద్కర్ విగ్రహం మీదుగా డిఎల్ఎన్ఆర్ హై స్కూల్ వరకు హెల్త్ ఫర్ వన్ సాగింది. యువకుల తోపాటు ముఖ్య అతిథులు కూడా ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. హెల్త్ ఫర్ రన్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ, స్థానం వచ్చిన యువకులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు బానిసలై భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సూచించారు. విద్య క్రీడలపై దృష్టి సారించాలని చెప్పారు. ముఖ్యంగా యువత ఫోన్లకు బానిసలు అవుతున్నారని గుర్తు చేశారు. సోషల్ మీడియాలో జరిగే మంచిని మాత్రమే యువకులు పాటించాలని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు బానిసలుగామరి ఆరోగ్యాలతోపాటు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని హెచ్చరించారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థుల పట్ల బాధ్యతగా వ్యవహ రించాలన్నారు. పొరపాటున ఏదైనా కేసులలో ఇరుక్కుంటే భవిష్యత్తు వినాశనమై పోతుందన్నారు. ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని బాగాచదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఇటువంటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ధనుష్ మొబైల్ అధినేత కళ్యాణ్‌ను వారు అభినందించారు.

# క్రీడల్లోనూ.. బాలికలు భళా..

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** బాలురుతోపాటు బాలికలు ఏమాత్రం తీసుకోకుండా భళా బాలికలు అంటూ క్రీడల్లో దూసుకొస్తున్నారు. అన్ని రంగాలలో బాలురుతోపాటు బాలికలు సై అంటూ ముందుకు వస్తున్నారు. ఈ నేపథ్యంలో వింజమూరులోని బాలికోన్నత పాఠశాలలో ఉన్న విద్యార్థినులు క్రీడల్లో తమ సత్తాను చూపుతున్నారు. పాఠశాలలో అనుకూలమైన ఆట మైదానం లేనప్పటికీ పట్టుదలతో సాధన చేశారు. ఇష్టమైన క్రీడల్లో పట్టును సాధించారు. జిల్లా రాష్ట్రస్థాయిలో పథకాలను చేజిక్కించుకున్నారు. ఆటల్లో రాణిస్తే ఉద్యోగాలు వస్తాయన్న ఉపాధ్యాయుల మాటలతో లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. సర్కార్ కొలువులు సాధించాలని కంకణం కట్టుకున్నారు. ఈ మేరకు కష్టపడుతున్నారు. జంప్ రోప్‌లో జాతీయస్థాయిలో రాణిస్తున్నారు.



## రాష్టస్థాయిలో ఏడు పతకాలు

ఈ పాఠశాలలో ఆరో తరగతి చదివే బాలికలు గత ఫిబ్రవరిలో కడప జిల్లా మైదుకూరులో జరిగిన సీనియర్ జంప్ రోప్ బాలికల విభాగంలో తమసత్తాను చాటారు. సిహెచ్ ఆషా, డి.భావన, ఎస్.దివ్యదక్షిణీ 8వ తరగతి విద్యార్థి నీలు షేక్ సోఫియా, పి.శ్రీలేఖ, షేక్ హసీమ 7 వెండి పతకాలు గెలుచుకున్నారు. ఇదే పాఠశాలకు చెందిన జి.వెంకట హర్షిని గతంలో జంప్ రోప్‌లో జాతీయస్థాయిలో ఐదు బంగారు మూడు వెండి పథకాలను సాధించింది. అంతర్జాతీయ స్థాయిలో థాయిలాండ్ జంప్ రోప్ పోటీలలో పాల్గొంది. ఇదే పాఠశాల వచ్చిందన్న బి.భవ్య శ్రీ జంప్ రోప్‌లో ఐదు బంగారు రెండు వెండి పథకాలను సాధించింది. మరో విద్యార్థిని సిహెచ్ తనుశ్రీ నాలుగు బంగారు రెండు వెండి పథకాలు దక్కించుకుంది. చదువుతోపాటు క్రీడల్లో రాణించే విధంగా ఆ పాఠశాల పీడీ రజిని విలాషిని విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి శిక్షణ ఇస్తున్నారు. రాష్ట్రీయ జాతీయ అంతర్జాతీయ పోటీలలో పాల్గొనే విధంగా ఇప్పటినుండి వారికి తగిన విధంగా శిక్షణను అందిస్తున్నారు.

# స్థానిక సంస్థలకు అధికారాలు బదలాయించాలి

- లోక్‌సత్తా నేత మాలకొండ రెడ్డి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక సంస్థలు ఆర్థిక అభివృద్ధిని సాధించడానికి సామాజిక న్యాయం కల్పించడానికి స్థానిక సంస్థలకు అధికారాలను వెంటనే బదలాయించాలని లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యులు ఎం.మాలకొండ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం స్ఫూర్తితో స్థానిక సంస్థలకు దాఖలు పరిచిన 29 అంశాలను, అలాగే మున్సిపాలిటీలకు దాఖలు పరిచిన 18 అంశాలను రాజ్యాంగంలో 73 74 రాజ్యాంగ సవరణల ప్రకారం అధికారాలు హక్కులు నిధులు ఇవ్వాలని కోరారు. మహాత్మా గాంధీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం సాధించాలంటే స్థానిక సంస్థల ప్రతినిధులను ప్రోత్సహించి వారిలో నాయకత్వ లక్షణాలను పెంపొందించాలని తెలియజేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదాయంలో 50శాతం స్థానిక సంస్థలకు కేటాయించి రాజకీయాలకు అతీతంగా గ్రామ స్వరాజ్య నిర్మాణానికి ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు.

# బుచ్చిలో ఉచిత కంటి వైద్య శిబిరం



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోని రామకృష్ణ నగర్‌లోని వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద రాష్ట్ర చేనేత శాఖ డైరెక్టర్ తాళ్ల స్వామి, 17వ వార్డు కౌన్సిలర్ వైష్ణవి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పట్టణంలోని ప్రజలు కంటి పరీక్షలు చేయించుకునేందుకు పెద్దతన తరలివచారు. సుశీల నేత్రాలయం వైద్యులు రోగులను పరీక్షించి మందులు అందజేశారు. కంటి వైద్యమందట ఇబ్బందులు పడే పేద ప్రజల కోసం ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. కంటి చికిత్స చేయించుకునేందుకు వచ్చిన రోగులకు పరీక్షించి మందులు అందజేశామన్నారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఎంవీ శేషయ్య, బీజేపీ నాయకులు కాసా శ్రీనివాసులు, రామిశెట్టి రమణమ్మ, వింజం రామానాయుడు, దుగ్గ శెట్టి హరి, శ్రీకాంత్, సుభాహాని, సందాని, చంబిటి ప్రసాద్, అంజయ్య, వెంకటస్వామి, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# వెంకటసుబ్బారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్సీ



**నెల్లూరు, మేజర్ న్యూస్ :** నెల్లూరు 14వ డివిజన్ బాలాజినగర్‌లో వైసీపీ నాయకులు నెల్లూరు వెంకటసుబ్బారెడ్డిని ఆదివారం వారి నివాసానికి వెళ్లి వైసీపీ సిటీ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బారెడ్డి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకుని వారు త్వరగా కోలుకోవాలని చంద్రశేఖర్ రెడ్డి ఆకాంక్షించారు.


# నేటి నుండి వేసవిజ్ఞాన శిబిరం

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో 40రోజుల వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించబడుతుందని గ్రంథాలయ అధికారి జ్యోతి కొండయ్య తెలిపారు. గ్రంథాలయ ఆధ్వర్యంలో చిన్నారులకు పలు అంశాలపై శిక్షణ ఇవ్వబడుతుందని ఆయన తెలిపారు.

**చిన్నారులకు నేర్పించే అంశాలు :** పుస్తక పఠనం, చిత్రలేఖనం, పేపర్ ఆర్ట్, స్పోకెన్ ఇంగ్లీష్, కథ చెప్పించడం, సులభగణితం, పుస్తక సమీక్ష, చదివించడం తదితర అంశాలపై ఈ శిబిరంలో శిక్షణ ఇవ్వబడుతుందని కావున పాఠశాల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

# ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తాం

- సీబీఎన్ అంటే ఒక బ్రాండ్
- సీఎం చంద్రబాబు సారధ్యంలో అభివృద్ధి పథంలో రాష్ట్రం
- నాయకులందరూ కసికట్టుగా ముందుకు సాగాలి
- కావలి అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం : ఎంపీ వేమిరెడ్డి





**కావలి, మేజర్‌న్యూస్ :** కూటమి నాయకులు, కార్యకర్తలను ఎవరూ విడదీయలేరని, అది ఎవరికీ సాధ్యం కాదని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. కావలి నియోజకవర్గంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ సభ్యులు బీద రవిచంద్ర, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు వంశీధర్, కావలి నియోజకవర్గం జనసేన ఇన్చార్జి అలహరి సుధాకర్ తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నుంచి భారీగా నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

▶▶ ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. తనను ఎంపీగా, కృష్ణారెడ్డిని ఎమ్మెల్యేగా గెపించిన ప్రతి నాయకుడు కార్యకర్తను కలవాలనే ఉద్దేశంతో ఆత్మీయ సమావేశాలను రూపొంంచామన్నారు. కూటమి ప్రభుత్వం ఇలాగే కలిసి నడవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారన్నారు. అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. వాటిని తెలియనీయకుండా పాలన సాగిస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి ఎంపీతో ప్రత్యేకంగా చర్చించి ఆ నియోకవర్గాల్లో ఉన్న సమస్యలను తెలుసుకున్నారని చెప్పారు. ఒక్క నిమిషం కూడా ఖాళీగా లేకుండా పనిచేసే ఏకైక వ్యక్తి చంద్రబాబు అని కొనియాడారు. చంద్రబాబు అంటే ఒక బ్రాండ్ అని అన్నారు. మత్స్యకారులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు భృతిని 20 వేలు చేశారన్నారు. ఒక్క నెల్లూరు జిల్లాలోనే 12 వేల మంకి మత్స్యకార భృతి అందించారన్నారు. త్వరలోనే దగదర్తి ఎయిర్ పోర్ట్, బీపీసీఎల్ ఏర్పాటుతో కావ జిల్లాకే తలమానికమవుతుందని చెప్పారు. కావలి నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.

▶▶ ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఒకపక్క ప్రధాని మోడీ నాయకత్వంలో, మరోపక్క సీఎం చంద్రబాబు గారి పాలనలో కావలి అనేక విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. కావలి కనక పట్టణం చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. రామాయపట్నం పోర్టు, బీపీసీఎస్ కంపెనీ వంటి అనేక పెద్ద ప్రాజెక్టుల సాధనలో ఎంపీ వేమిరెడ్డి పాత్ర అమోఘమన్నారు. కుటుంబ సభ్యుల మధ్య, ఆత్మీయుల మధ్య పార్టీల నాయకులు కార్యకర్తల ఆత్మీయ సమావేశం గొప్ప అనుభూతిని ఇస్తుందన్నారు. కసిమెలిసి ముందుకు సాగేలా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రూపొంంచిన ఈ కార్యక్రమం చాలా గొప్పదని చెప్పారు. తాను రాసిన 3 లేఖలకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్పంంచి సమస్యలను కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకువెళ్లారన్నారు. ఎంపీ వేమిరెడ్డి కృషితో 17 కోట్ల నిధులు కావకి వచ్చాయని చెప్పారు. దగదర్తి ఎయిర్పోర్ట్ ను భూసేకరణకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కృషితో 30 కోట్ల రూపాయలు వచ్చాయని చెప్పారు. ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ.. మే 2వ తేదీన రాజధాని పనులకు ప్రధాని నరేంద్ర మోడీ అమరావతికి రానున్నట్లు చెప్పారు. కావలిలో సెల్ఫీ పాయింట్ అనే కాన్సెప్ట్‌తో వినూత్నంగా ఆలోచించారని ఎమ్మెల్యేను కొనియాడారు. కావలి–తుమ్మలపెంట రోడ్డు అభివృద్ధికి కట్టుబడి ఉండి పూర్తి చేస్తున్నారన్నారు. డీఎం ఛానల్, డీఆర్ ఛానల్ కెనాల్స్ అభివృద్ధి చేస్తున్న ఘనత కావ్య కృష్ణారెడ్డికే చెందుతుందన్నారు. గత ప్రభుత్వం అనేక దుర్మాగాలు చేసిందని, దలిత యువకుడు ఎవరి వల్ల ఆత్మహత్య చేసుకున్నారో ప్రజలందరికీ తెలుసన్నారు. రామాయపట్నం పోర్ట్, బిపిసిఎల్ సాధనకు ఎంపీ ఎంతో కృషి చేశారని చెప్పారు. బిట్రగుంట రైల్వే భూములను సద్వినియోగం చేసుకునేలా కేంద్ర మంత్రులతో చర్చిస్తున్న ఎంపీకి ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

▶▶ నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ.. కార్యకర్తలు, తల్లిదండ్రుల రుణం తీర్చుకోలేమన్నారు. నవ మాసాలు మోసిన తల్లి బిడ్డను చూసి మురిసిపోతుందని, కార్యకర్త ఎమ్మెల్యే గెలిచిన తర్వాత మురిసిపోతాడన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లాంటి ఎంపీ రాష్ట్రంలో, దేశంలో ఎవరూ ఉండరన్నారు. పది మంకి సేవ చేసే గుణం ఆయనకే చెందన్నారు. కేవలం ఆత్మగౌరవం కోసమే పార్టీని వీడి టీడీపీలోకి వచ్చి ప్రభంజనం సృష్టించారన్నారు. అవకాశ రాజకీయాలు ఆయనకు చేతకావని చెప్పారు.

▶▶ బీజేపీ జిల్లా అధ్యక్షులు వంశీధర్ మాట్లాడుతూ.. పార్టీ గెలుపు కోసం కష్టపడిన ప్రతి ఒక్కరిని కలవాలన్న ఉద్దేశంతో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఈ ఆత్మీయ సమావేశాలకు శ్రీకారం చుట్టారున్నారు. ప్రతి నియోజక వర్గంలో దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందజేసే కార్యక్రమం చేపట్టడం ఆయన దాతృత్వానికి నిదర్శనమన్నారు.

▶▶ జనసేన ఇన్‌చార్జ్ అలహరి సుధాకర్ మాట్లాడుతూ.. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జిల్లాకు గర్వకారణమన్నారు. అనేక సేవా కార్యక్రమాలతో ప్రజలకు చేరువైన ఆయన పద్ధతి ఇప్పటికీ ఆశ్చర్యకరంగా ఉందన్నారు. కావలి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేవిధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సేవకు నిలువెత్తు రూపం వేమిరెడ్డి

- సంపాదించిన దాన్ని ప్రజలకు పంచడం వీపీఆర్‌కే సాధ్యం
- దివ్యాంగులకు భరోసాగా నిలుస్తూ ట్రై సైకిళ్ల అందజేత
- మానవసేవే మాధవసేవ అనేమాటను నిజం చేస్తూ ముందుకు



**కావలి, మేజర్‌న్యూస్ :** వ్యాంగుల ముఖాల్లో చిరునవ్వులు పూయిస్తూ.. కావలి పట్టణంలో పండగ వాతావరణంలో దివ్యాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లు పంపిణీ కార్యక్రమం ఘనంగా సాగిం. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో వీపీఆర్ ఫౌండేషన్ తరఫున ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డితో కలిసి చేపట్టిన ఈ కార్యక్రమంలో నడవలేని వ్యాంగులకు ట్రై సైకిళ్లు అందిస్తూ.. వారి వద్దకు వెళ్లి యోగక్షేమాలు అడుగుతూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు వీపీఆర్ ఫౌండేషన్ తరఫున ప్రత్యేక సర్టిఫికెట్లు అంంచారు. ఒక్కొక్కరికి రూ.40 వేలు విలువ చేసే ఎలక్ట్రికల్ ట్రై సైకిల్‌ను ఉచితంగా అందజేయడం పట్ల దివ్యాంగులు నేతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

▶▶ ఈ సందర్భంగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. జీవితంలో అందరూ డబ్బు సంపాదిస్తారని, క్దొ మంకి మాత్రమే ప్రజలకు పంచే మంచి మనసు ఉంటుందన్నారు. నిజమైన నీతిమంతుడు, నిజమైన సేవా తత్పరుడు, తాను సంపాదించిన డబ్బులో కొంత భాగం దేవుడికి ఇవ్వడంతో పాటు ప్రజలకు సేవ చేస్తూ గొప్ప వారిగా నిచారన్నారు. ప్రతి ఒక్కరూ డబ్బు వెంట పడతారని డబ్బు బాగా సంపాదించి ధనవంతులు అవుతారన్నారు. కానీ మంచివాడు అనిపించుకోవడం ఎవరికీ ధైర్యం సరిపోదన్నారు. మానవసేవే మాధవసేవ అని తలిచి.. జిల్లావ్యాప్తంగా వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసిన వ్యక్తి ప్రభాకర్ రెడ్డి అని చెప్పారు. నెల్లూరు పార్లమెంటు పరిధిలో అన్ని నియోజకవర్గాల్లో దివ్యాంగులను గుర్తించి దాదాపు 40 వేల విలువ చేసే ఎలక్ట్రిక్ ట్రై సైకిల్స్ అంంచడం ఆయన గొప్ప మనసుకు నిదర్శనమన్నారు. అందుకే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సేవలను గుర్తించి ఆయన సేవలు పార్టీకి అవసరమని భావించి, టీడీపీలోకి ఆహ్వానించారన్నారు. వేమిరెడ్డి నాయకత్వంలో నెల్లూరు జిల్లాలో నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగుతున్నారని చెప్పారు. ఈ సందర్భంగా కావ నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

▶▶ ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర మాట్లాడుతూ.. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో దివ్యాంగులను ట్రై సైకిళ్లు అంంచే కార్యక్రమం నిర్వహించడం ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికే చెందిందన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి.. తాను రాజకీయాల్లోకి రాకముందు నుంచే ప్రజాసేవ చేస్తున్నారన్నారు. టీటీడీ బోర్డు మెంబర్, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని కలిసి బిట్రగుంట వెంకటేశ్వరస్వామి కోనేరు బాగు చేయాలని కోరామని, దానికి వేమిరెడ్డి దంపతలు అంగీకరించి రూ.2 కోట్ల తో బాగు చేసేందుకు అంగీకారం తెలిపారన్నారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

▶▶ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. వ్యాంగుల బాధలను చూసిన తాను వారికి ఏం చేయగలుగుతామా అన్న ఆలోచనతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. దివ్యాంగులకు కదలిక ముఖ్యమని, వారి ఆత్మధైర్యం కోల్పోకుండా చేయడం కోసం ట్రై సైకిల్స్ అందిస్తున్నామన్నారు. ఉదయగిరితో ప్రారంభమైన ఈ కార్యక్రమం.. ప్రస్తుతం కావలిలో జరుగుతుందన్నారు. ఇప్పటివరకు దాదాపు 850 ట్రై సైకిల్స్ అంంచగగామన్నారు. వీటిని అందించడమే కాకుండా మెయింటనెన్స్ కూడా ఫౌండేషన్ ఆధ్వర్యంలోనే చేపడుతామన్నారు. దివ్యాంగులు జాగ్రత్తగా వీటిని నడపాలని ఆయన సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడంలోనే తనకు ఆనందం ఉందని, అందుకే పట్టుదలతో చేస్తున్నానన్నారు. మరిన్ని ప్రజాపయోగ కార్యక్రమాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని వివరించారు. నియోజకవర్గంలో ఉన్న ఎమ్మెల్యేల సహకారంతోనే తాను ఇలాంటి కార్యక్రమాలు చేయగలుగుతున్నానని, వారందనికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కావ జనసేన ఇన్చార్జి అలహరి సుధాకర్, బీజేపీ జిల్లా అధ్యక్షులు వంశీధర్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు ఆదివారం

## అన్ని సేవల ద్వారా రికార్డు ఆదాయం




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆదివారం వివిధ రకాల సేవలు. దర్శనాలు, ప్రసాదాలు, వసతి సముదాయాలు, విరాళాలు ద్వారా మునుపెన్న డూ లేనివిధంగా సాయంత్రం గం. 6ని.ల వరకు 1,02,62,356 రూపాయలు వివిధ సేవలు దర్శనాలు ఇతరత్రా ద్వార దేవస్థానంనకు రాబడి రావడం జరి గింది. రాహు కేతు పూజ లు రికార్డ్ స్థాయిలో 8,766 రాహు కేతు పూజలు భక్తులు జరుపుకోవడం జరిగింది. ఆదివారం స్వామిఅమ్మ వార్లను 26,392 మంది భక్తులు దర్శించుకున్నారు. దర్శనానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా ఎమ్మెల్యే బొజ్జల సుదీర్‌రెడ్డి ముందస్తు సూచనలతో కార్య నిర్వహణాధికారి టి.బాపిరెడ్డి ఉదయం నుంచి అన్ని విభాగాలు సందర్శిస్తూ ఇతర అన్నివిభాగాలు దేవస్థాన సిబ్బంది సహకారంతో భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా మెరుగైన సేవలుతో కూడిన సుదర్శనం కల్పించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు ఈరోజు రాబడి మునుపేనుడు లేదని కార్యనిర్వాహన అధికారి టి.బాపిరెడ్డి ప్రకటనలో తెలిపారు.

## 40 కుటుంబాలకు స్వయంపాక వితరణ

**వాకాడు, మేజర్‌న్యూస్ :** వాకాడు మండలం బాలిరెడ్డిపాళెంలోని సీతారామధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా కాకుమాను మండల కేంద్రంలోని శ్రీదేవిభూదేవి సమేత చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రవాస భారతీయులు రామిరెడ్డి వేంకటరామిరెడ్డి, హైమావతమ్మ, మధుకిరణ్ రెడ్డి, లావణ్య కుటుంబ సభ్యుల సౌజన్యంతో ముఖ్యఅతిథులు కాకుమాను సిద్ధాంతి, డాక్టర్ దీవి శ్రీనివాస్ చేతులమీదుగా 40 పేదకుటుంబాలకు ఒక లక్ష 35వేల రూపాయలు విలువ చేసే ఫలసరుకులు, కూరగాయలు అందజేశారు. ముఖ్యఅతిథులు మాట్లాడుతూ.. విదేశాల్లో ఉన్నప్పటికీ స్వదేశంలోని ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారి గురించి ఆలోచించడం దాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి దీవి అనంతబాబు, డాక్టర్ వినుకొండ శ్రీనివాస మూర్తి, రఘు రామాచార్యులు, వాణి, వంశీ ప్రియ పాల్గొన్నారు.

# జిల్లాలో హాస్టల్ భవనాల మరమ్మత్తులకు 9.64కోట్లు

## జిల్లా డిప్యుటిడైరెక్టర్ శోభారాణి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** జిల్లాలో హాస్టల్ భవనాల మరమ్మత్తులకు 9.6కోట్ల రూపాయలు మంజూరయ్యాయని జిల్లా సాంగికసంక్షేమశాఖ డిప్యుటిడైరెక్టర్ కె.శోభారాణి పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరులోని ప్రభుత్వ కాలేజి బాలుర వసతిగృహంలో ఆత్మకూరు సహాయసాంఘిక సంక్షేమాధికారి కె.బ్రహ్మానందాచారి ఆధ్వర్యంలో ఆత్మకూరు, పొదలకూరు ఏఎస్‌డబ్ల్యువోల పరిధిలోని ప్రభుత్వ హాస్టళ్ళ టెన్త్ విద్యార్థులతో ప్రత్యేక అభినందన కార్యక్రమం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిధిగా శోభారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికామార్కులు సాధించి ప్రతిభ చూపిన హాస్టల్ విద్యార్థులను ఆమె అభినందించి వారికి వెంగంపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు మస్తానయ్య విరాళంగా అందజేసిన నగదుపారితోషికాలను పంపిణీ చేశారు. సమావేశానంతరం డిప్యుటిడైరెక్టర్ శోభారాణి విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో దెబ్బతిన్న హాస్టల్ భవనాల మరమ్మత్తులకు 9.64కోట్ల రూపాయల నిధులు మంజూరుకాగా పనులు కూడా ప్రారంభమయ్యాయన్నారు. జిల్లాలో డీడీగా తాను నాలుగునెలల క్రితమే బాధ్యతలు స్వీకరించానని, టెన్త్ విద్యార్థుల ఫలితాలు, భవనాల మరమ్మత్తులు, ఇతర మౌలికవసతులపట్ల ప్రత్యేక దృష్టి సారించానన్నారు. టెన్త్ విద్యార్థులకోసం ఒక ప్రత్యేక యాప్ రూపొందించి నిరంతరం పర్యవేక్షిస్తున్నానని, ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నానని, ఈదపా టెన్త్‌లో తమ శాఖ ఆధ్వర్యంలోని 45 హాస్టల్స్‌కు చెందిన టెన్త్ విద్యార్థులు 402 మంది హాజరుకాగా 322మంది ఉత్తీర్ణులయ్యారని, 25 హాస్టల్స్‌లో 100శాతం ఫలితాలు వచ్చాయని, 26మంది విద్యార్థులు 500కుపైగా మార్కులు సాధించారని ఆమె తెలిపారు. రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌ల దృష్టికి భవనాల విషయం తీసుకెళ్ళగా వారు వెంటనే స్పందించి భవనాల మరమ్మత్తులకు నిధులు మంజూరు చేశారన్నారు. మనుబోలు, కందుకూరుల్లో రెండు నూతన భవనాలకు కూడా నిధులు మంజూరయ్యాయని ఆమె తెలిపారు. జిల్లాలో ఆరు హాస్టల్స్ ప్రవేటు భవనాల్లో ఉన్నాయని, అందులో ఆత్మకూరు పరిధిలో కూడా రెండు హాస్టల్స్ ప్రవేటు భవనాల్లో ఉన్నాయన్నారు. ఈవిద్యాసంవత్సరం ప్రారంభం నాటికి భవనాల మరమ్మత్తులు పూరిచేసేలా, అన్ని మౌలికవసతులు సక్రమంగా ఉండేలా, వసతిగృహాలు పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రవేటు భవనాల యజమానులు కూడా ఆయా భవనాల్లో తగిన మరమ్మత్తులు అవసరంమేరకు తీసుకోవాలంటూ ఆదేశించామని ఆమె వివరించారు. హాస్టల్స్‌లో టెన్త్ విద్యార్థులకు ట్యూటర్లను కొనసాగిస్తున్నామని, పరిక్షల సమయంలో అదనపు ఉపాహారాన్ని అందిస్తున్నామని, మోటివేషన్ తరగతులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఒక ప్రశ్నకు సమాధానంగా ఆమె మాట్లాడుతూ అనంతసాగరం మండలం రేవూరు బాలుర హాస్టల్ భవనం శిథిలమైనందున మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్ళానని, 1.37కోట్ల రూపాయల నిధులు కేటాయించారని ఆమె వెల్లడించారు. ఈకార్యక్రమంలో వసతిగృహసంక్షేమాధికారులు బి.పద్మనాభరెడ్డి, పి.సంగీత, కె.నిరంజన్, సనా, డి.శ్రీనివాసులు, పొదలకూరు ఏఎస్‌డబ్ల్యువో పరిధిలోని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, నాలుగవతరగతి ఉద్యోగులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ధ్యానంతో ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం ఖాయం : కంచి






**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ధ్యానంతో ఏకాగ్రత, మానసికప్రశాంతత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని నిత్యాన్నదాత, శ్రీసాంబశివచారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరులో తెలుగుభారతిసేవా సమితి ఆధ్వర్యంలో ప్రతినెలా ఆదివారం మంచిమాట కార్యక్రమాన్ని నిర్వహించడం, ఒక్కో ప్రాధాన్యత కలిగిన వ్యక్తిని వక్తగా రప్పించి సందేశమిప్పించడం జరుగుతుంటుంది. ఈ ఆదివారం 'ధ్యానం ఆధ్యాత్మిక జీవితం' మానవసేవయే మాధవసేవ అనే అంశాలపై కంచిపరమేశ్వరరెడ్డిని వక్తగా వ్యవహరించారు. ఆయన ప్రసంగిస్తూ ఆధ్యాత్మికజీవితం అంటే పరమార్ధం తెలుసుకునే ప్రయాణం, దైవసన్నిధిని అనుభవించడం, మానవ విలువలను ఆచరించడం అని పేర్కొన్నారు. ధ్యానంద్వారా మనస్సు స్వచ్ఛమవుతుందని, దయ, సహనశీలం. సత్యనిష్ట తదితర గుణాలు పెరుగుతాయన్నారు. ప్రతిమనిషిలోనూ దైవస్వరూపం ఉంటుందని, ఒకరిని ప్రేమించడం, సేవించడం భగవంతునిసేవిస్తున్నట్లే నని, మానవసేవలో నిరహంకారభావంతో స్వప్రయోజనం లేకుండా ప్రేమతో సహాయపడడం ప్రధానమని ఆయన అభిప్రాయపడ్డారు. ఉన్నంతలో సేవచేసినట్లయితే సమాజానికి ఉపయోగపడ్డవారమవుతామని ఆయన పేర్కొన్నారు. తనవంతుగా అన్నదానం, విద్యాదానం, మంచినీరు, మజ్జిగ చలివేంద్రాల ఏర్పాటు, కైలాసరథం, శీతలశవపేటికలు సమకూర్చడం, మృతిచెందినవారి కుటుంబాలకు 10వేలరూపాయల ఆర్థికసాయం తదితర సేవాకార్యక్రమాలు ఎంతో సంతృప్తినిస్తున్నాయన్నారు. అందరూ తమవంతుగా ధ్యానం చేయాలని, సేవాకార్యక్రమాలు నిర్వహించాలని పరమేశ్వరరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుభారతి సేవాసమితి అధ్యక్షుడు సోమవరపు సుబ్బరాయుడు, ప్రధానకార్యదర్శి అన్నపురెడ్డి పెదవెంకటరెడ్డి, సమితి ప్రతినిధులు ఏ.గోవిందరెడ్డి, కొల్లా వెంకటేశ్వర్లు, డాక్టర్ పి.ఎస్.బి.శ్రీనివాసులు, సోమవరపు యానాదిరెడ్డి, ఎస్.వి.రమణయ్య, కె.వి.శేషారెడ్డి, రాఘవేంద్రరావు, కుడుముల సుధాకర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, నరశింహారెడ్డి, వెలిశెట్టి నారాయణరావు, రామయ్యస్వామి, ఒమ్మిన సుబ్రహ్మణ్యం, టి.సి.వి.సుబ్బయ్య, ఎస్.రామ్మోహన్‌రెడ్డి, శివరామిరెడ్డి, కలిశెట్టి రవీంద్రకుమార్, అపర్ణాచక్రవర్తి, తెలుగుభారతి, సాంబశివ చారిటబుల్‌ట్రస్ట్‌ల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అచ్చమాంబ పొంగళ్ళు

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రి పాడు మండలంలోని పొంగూరు మాలిచేలో వెలసిన అచ్చమాంబ ఆలయం వద్ద ఆదివారం భక్తులు ఘనంగా పొంగళ్ళు పొంగించారు. ఈ సందర్భంగా మహిళలు ఉపవాసాలు ఉండి పొంగళ్ళు పొంగించి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. కోర్కెలు తీర్చే కల్పవల్లిగా నెలకొన్న ఈ ఆలయం వద్దకు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అత్యధిక సంఖ్యలో హాజరవుతున్నారు. ఆలయం వద్దకు వచ్చినటువంటి భక్తులకు ఆలయ కమిటీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది.



# మర్రిపాడులో కొవ్వొత్తుల ర్యాలీతో నిరసన



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** జమ్ము కాశ్మీర్‌లోని పహాల్గంలో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ మర్రిపాడు బస్టాండ్ సెంటర్లో కొవ్వొత్తుల ర్యాలీతో ఆదివారం సాయంత్రం నిరసన తెలిపారు. జమ్మూ కాశ్మీర్లోని పహాల్గంలోని యాత్రికులపై ముష్కరులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మూలి వెంగయ్య మాట్లాడుతూ.. పహాల్గంలో ఉగ్రవాదుల చేతిలో మరణించిన 28మంది అమాయక పర్యాటకులపై కాల్పుల దాడిని ఖండిస్తు ఉగ్రవాదులు చేసిన పని పిరికిబంధ చర్యగా అభివర్ణిస్తూ మృతి చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని తెలిపారు. టీడీపీ సీనియర్ నాయకుడు ఆరికట్ల పుల్లయ్య మాట్లాడుతూ.. భారతదేశంలో అన్ని మతస్తుల వారు అన్నదమ్ముల కలిసి ఉంటారని పహాల్గం పర్యటనకు వచ్చిన యాత్రికులపై కాల్పులు జరపడాన్ని ఖండిస్తున్నమన్నారు. ఉగ్రవాదుల దాడిలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని అన్నారు. ఉగ్రదాడికి కారణమైన ఉగ్రవాదులను గుర్తించి వారిని పెంచి పోషిస్తున్న ఉగ్రవాద సంస్థలు సమూలంగా తుడిచివేయాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కొవ్వొత్తుల ర్యాలీలో ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి ఉగ్రవాదుల దాడికి నిరసనగా ర్యాలీలో పాల్గొని చనిపోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గ్రహణం పట్టింది

## ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** మత్స్యకారులంటే తనకు ప్రత్యేక అభిమానం ఉందని సర్వేపల్లి ఎమ్మెల్యే, రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం తోటపల్లి గూడూరు మండలం కోడూరు పంచాయతీ పరిధిలోని మత్స్యకార గ్రామమైన వెంకటేశ్వర పాలెంలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదివారం పర్యటించారు. టీడీపీ నాయకులు వీరబోయిన గంగాధర్ మత్స్యకార నాయకులు ఆవుల మునిరత్నం సోమిరెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మత్స్యకారులపై వరాల జల్లు కురిపించారు. మత్స్యకారులైన 1887 మందికి వేట నిషేధ మృతి కింద రూ.3,77,40,000 రూపాయల చెక్కును మత్స్యకారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వంలో వేట నిషేధ బృతి కింద ఇచ్చిన 10వేల రూపాయలను 20వేలు పెంచిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనని అన్నారు. ఒక్క సర్వేపల్లి నియోజకవర్గంలోనే సుమారు మూడు కోట్ల 78 లక్షలు జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాలకు కలిపి ఇంచుమించు 25 కోట్లు విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మత్స్యకారులందరూ రుణపడి ఉంటారని అన్నారు. చేపల వేటకు వెళ్లే మత్స్యకారులకు కోటి 20లక్షల విలువ చేసే బోటును కేవలం 20లక్షలకే అందజేస్తున్నామని ఇందులో 50లక్షలు సబ్సిడీ 50లక్షలు బ్యాంకు లోన్ కింద పొందవచ్చు అన్నారు. ప్రభుత్వం మరల గాడిలో పడిందని ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే సత్తా కూటమి ప్రభుత్వానికి ఉందని భరోసా ఇచ్చారు. మే నెల నుంచి తల్లికి వందనం క్రింద ఇంట్లో ఉన్న ప్రతి బిడ్డకి 15000 చొప్పున అందజేస్తామని అలాగే రైతులకు కేంద్రం ఇచ్చే 6వేలు కాకుండా మరో 14వేలు కలిపి 20వేలు అందజేస్తామన్నారు. వైసీపీ నాయకులు కొందరు జైల్లో కొందరు బెయిల్ మీద బయట తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, మండల అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి, సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, బాబు నాయుడు ఇతర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఎండలు తాళలేక.. మూగజీవాల రోదన



మర్రిపాడు, మేజర్‌న్యూస్ : అసలే మెట్ట ప్రాంతం. ఆపై భానుడి భగభగలు.. ఇంకేముంది మూగజీవాలకు త్రాగునీరు కూడా కరువైంది. ఫలితంగా ఉష్ణోగ్రతల ధాటికి తట్టుకోలేక నీరు కూడా కరువవడంతో ఆ మూగజీవాల రోదనకు అంతులేకుండా పోతోంది. ఎటు చూసినా బీడు భూములే దర్శనమిస్తున్నాయి. పచ్చిగా కనిపించే దాఖలాలే లేవు. ఈ నేపథ్యంలో పశువులు, మేకలు, గొర్రెలు, ఆవులకు త్రాగునీరు కరువైంది. మెట్ట ప్రాంతమైన మర్రిపాడు మండలంలో ఈ దుస్థితి నెలకొన్న సంబంధిత అధికారులు కనీసం నీటి తొట్టెలను కూడా ఏర్పాటు చేయకపోవడంతో ఆ మూగజీవాలు ప్రస్తుతం నీటి కోసం అగచాట్లు తప్పదం లేదు. మండలంలో ఎక్కువ శాతం పాడిపరిశ్రమ మీదే ఆధారపడి జీవిస్తున్నారు. కారణం సాగునీరు లేక పంటలు పండే పరిస్థితి లేదు. అందువలన పశువులతోపాటుగా మేకలు గొర్రెలు ఆవులను తీసుకొని జీవనాధారంగా కాలం గడుపుతున్నారు. ఈ తరుణంలో ఆ మూగజీవాలకు పచ్చిక లేకపోగా తాగేందుకు నీళ్లు కూడా కరువు అవడంతో రోదనను అనుభవిస్తున్నాయి. వాగుల్లో వంకల్లో చెరువుల్లో నీరు సమృద్ధిగా ఉన్నట్లయితే ఆ మూగ జీవాలను మేత కోసం తీసుకెళ్లిన సందర్భంలో వాటిలో దాహాన్ని తీర్చి బతికించుకునే వాళ్ళు. కానీ ప్రస్తుత ఏడాది ఆ పరిస్థితి కనిపించడం లేదని పశు రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆ మూగజీవాలకు మేతను అందించేందుకు అటవీ ప్రాంతానికి తీసుకెళ్లినప్పటికీ వాటికి దాహం తీర్చేందుకు రైతుల పదరాన్ని పాట్లు పడుతున్నారు. ఎక్కడ చూసినా నీరు కనిపించకపోవడంతో తిరిగి ఇంటికి వచ్చి వాటి దాహాన్ని తీరుస్తున్నారు. వన్యప్రాణుల సంరక్షణ కొరకైనా అటవీ ప్రాంతాల్లో నీటి తొట్టెలను ఏర్పాటు చేసి మూగజీవాలతోపాటు కొన్ని ప్రాణులు కూడా త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా మండల ప్రజలు, రైతులు కోరుతున్నారు.



# కమ్మవారిపాలెంలో గ్రామ కమిటీలు ఎన్నిక

## ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాకర్ల



జలదంకి, మేజర్‌న్యూస్ : జలదంకి మండలం కమ్మవారి పాలెం గ్రామంలో ఆదివారం టీడీపీ గ్రామ కమిటీలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హాజరయ్యారు. మండలం, గ్రామ నాయకుల సమక్షంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో టీడీపీ గ్రామ కమిటీలను ఎంపిక చేశారు. ఐక్యంగా గ్రామ స్వరాజ్యం కోసం పాటుపడాలన్నారు. అభివృద్ధిని అడ్డుకునే వారిని ఉపేక్షించేది లేదన్నారు. గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామ కమిటీలు పార్టీ, గ్రామ అభివృద్ధికి శ్రీకారం చుట్టాలన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మధుమోహన్‌రెడ్డి పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య తెలుగుదేశం మండల నాయకులు గ్రామ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మార్గదర్శి- బంగారు కుటుంబంలో భాగస్వాములు కండి

## జిల్లా కలెక్టర్ ఆనంద్ పిలుపు



నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : పేదరికం లేని సమాజం కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రూపొందించిన మార్గదర్శి -బంగారు కుటుంబం పథకంలో ఆసక్తి ఉన్నవారు స్వచ్ఛందంగా భాగస్వాములు కావచ్చని జిల్లా కలెక్టర్ ఆనంద్ అన్నారు. ఆదివారం ఆయన మార్గదర్శి – బంగారు కుటుంబం పథకం గురించి టెలి కాన్ఫరెన్స్ ద్వారా అధికారులలో అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో దాదాపు ఒక లక్ష కుటుంబాలు పీ4 (public private peoples partenership) లో సహాయం అవసరం ఉన్న కుటుంబాలుగా గుర్తించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, పారిశ్రామికవేత్తలు, ధనికులు, సేవా భావం కలిగిన వారు ఈ పథకంలో స్వచ్ఛందంగా భాగస్వాములు కావచ్చని కలెక్టర్ అన్నారు. జిల్లాలోప్రతి శాఖ కనీసం 10 మందిని మార్గదర్శి- బంగారు కుటుంబం పథకంలో పేదవారికి సహకారం అందించే విధంగా భాగస్వాములయ్యేటట్లు అవగాహన కల్పించాలన్నారు. ఎవరినీ బలవంతంగా ఈ పథకంలో చేర్చవద్దని, ఇది కేవలం స్వచ్ఛంద పథకమేనని అన్నారు. పేద కుటుంబాలను పేదరికం నుండి బయటకు తీసుకురావడానికి ఆ కుటుంబాలను దత్తత తీసుకోవడం, వారికి మార్గదర్శకులుగా ఆర్థిక సహకారం అందించడం సంపద,ఆరోగ్యం సృష్టించటం ద్వారా సంతోష్ ఆంధ్రప్రదేశ్ చేయాలన్నారు. కుటుంబాలలో అవసరాలను గుర్తించి సహకారం అందించటం, వ్యాపార రుణాలు ఇప్పించటం, యువతకు కెరీర్ గైడెన్స్ అందించడం, కుటుంబాలలో, గ్రామాలలో, సమాజంలో అవసరాలను గుర్తించి ఆర్థిక సహాయం అందించటం ద్వారా సమస్యలను పరిష్కరించడం, వారితో అనుబంధం పెంపొందించుకోవడం ద్వారా సేవలందించవచ్చు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు ఈ పథకంలో అవకాశం, ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ పేదరిక నిర్మూలనలో భాగస్వాములు అయి పేదరికం లేని జిల్లాగా మార్చాలన్నారు.

# భగవద్రామానుజాచార్యుల అవతారోత్సవాలు





నెల్లూరు కల్చర్, మేజర్‌న్యూస్ : శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానం, రంగనాయకులపేట, నెల్లూరు నందు ఆదివారం శ్రీ భగవద్రామానుజాచార్యుల 1008వ అవతారోత్సవాలు సందర్భంగా ఉదయం తిరుమంజనం జరిగింది. సాయంత్రం మంగళశాసనోత్సవం తదుపరి పేట ఉత్సవం అత్యంత వైభవంగా జరిగినది. ఉభయ కర్తలుగా 'సూకల జానకమ్మ ఎండోమెంట్ గాను శ్రీ దగ్గుమాటి వెంకట సురేష్" వ్యవహరించారు. ఈ కార్యక్రమంకు ఆలయ ఈఓ ఆళ్ళ శ్రీనివాస రెడ్డి, దేవస్థాన సిబ్బంది, అర్చకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్వీయధృవీకరణతో భవననిర్మాణాలకు అనుమతి



ఆత్మకూరు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం తాజాగా ఇచ్చిన జివో ప్రకారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో స్వీయధృవీకరణ అంగీకారపత్రం సమర్పిస్తే భవనాల నిర్మాణాలకు అనుమతి ఇస్తామని స్థానిక మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్ పేర్కొన్నారు. సులభతరంగా అనుమతి మంజూరు చేస్తామని ఆయన తెలిపారు. మున్సిపల్ పరిధిలో లైసెన్స్‌పొందిన టెక్నికల్ ప్రతినిధులు, సర్వేయర్లు, ఇంజనీర్ల ద్వారా గ్రామకంఠం అధికార లేఅవుట్లను, స్వంత ధృవీకరణ పత్రాలతో దరఖాస్తులు చేస్తే అత్యంత పారదర్శకంగా భవననిర్మాణాలకు అనుమతి ఇస్తామని గంగాప్రసాద్ పేర్కొన్నారు. ఆసక్తిగలవారు ఎవరైనా ఐటిఐ(సివిల్), డిప్లమా(సివిల్), బిటెక్(సివిల్) వారు టెక్నికల్‌పర్సన్స్, సర్వేయర్, ఇంజనీర్ లైసెన్సులకోసం తమకు దరఖాస్తులు చేసుకోవాలని కమీషనర్ గంగాప్రసాద్ కోరారు. భవననిర్మాణ అనుమతుల వివరాల కోసం తమ కార్యాలయంలో హెల్ప్‌డెస్క్ 8688551394 ఏర్పాటు చేశామని, అవసరమైన వారు సంప్రదించాలని కమీషనర్ పేర్కొన్నారు.

# కసుమూరులో క్యాండిల్ ర్యాలీ

- ఉగ్రవాద దాడులను ఖండించిన ప్రజలు




వెంకటాచలం, మేజర్‌న్యూస్ : నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం కసుమూరు గ్రామంలో ఆదివారం జమ్ము కాశ్మీర్‌లో భారతీయ యాత్రికులపై జరిగిన ఉగ్రవాద దాడులను ఖండిస్తూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. పార్టీలకు అతీతంగా గ్రామస్తులు ఏకమై, వీవర్స్ కాలనీ నుండి గంగ మెట్ల వరకు భారీ ఎత్తున నినాదాలతో ర్యాలీ చేపట్టారు. 'పాకిస్తాన్ డౌన్ డౌన్' అంటూ ప్రజలు ఉగ్రవాదంపై తమ ఆగ్రహాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా గ్రామ ప్రముఖుడు అల్లూరు ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ.. 'పాకిస్తాన్ మద్దతుతో జరిగిన ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ దాడికి పాకిస్తాన్ తప్పకుండా తగిన మూల్యం చెల్లించక తప్పదు' అన్నారు. జమ్ము కాశ్మీర్ దాడిలో మరణించిన వారికి శాంతి చేకూరాలని కోరుతూ ఈ క్యాండిల్ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బుర్ర శీను, సయ్యద్ అన్వర్, తుమాటి మాధవ, షేక్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

